FLASH EDITION
WWW. AMMADAILY.COM

EVENING 5PM


AMMA NEWS

డిజిటల్

గురువారం
2 నవంబర్ 2023




# గులాబీలో బంధు గుబులు!




## ప్రచారానికి జంకుతున్న నాయకులు

- దళిత, బీసీ, మైనారిటీ బంధులపై ఊరూరా నిలదీతలు
- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడితో మరింత అప్రమత్తం

గులాబీ దళంలో 'బంధు'ల గుబులు నెలకొంది. దళిత, బీసీ, మైనారిటీ బంధు పథకాలు ఇప్పుడు అధికార పార్టీని ఇరకాటంలోకి నెట్టడమే ఇందుకు కారణం. ఈ ఎన్నికల్లో ఓట్లు గుమ్మరిస్తాయ`నుకున్న ఆయా పథకాలు తమకు ఫలితాలను తెచ్చిపెట్టకపోగా.. ప్రతిబంధకాలుగా మారుతున్నా యని సాక్షాత్తు పార్టీ కీలక నేతలే వాపోతున్నారు. తాజాగా దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి ఘటనతో మరింత బెంబేలు ఎత్తుతున్నారు. సదరు నిందితుడికి దళితబంధు పథకం రాలేదన్న కక్షతోనే ఎంపీపై దాడికి తెగబడినట్లు సొంత పార్టీ నాయకులే చెబుతుం డటం గమనార్హం.

ప్రత్యేక ప్రతినిధి అమ్మన్యూస్




# కాంగ్రెస్ వైపు.. ఓటర్ల చూపు..!

కంది శ్రీనివాసరెడ్డి రాకతో కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

స్వచ్ఛందంగా తరలివస్తున్న నాయకులు, కార్యకర్తలు

2లో



## చూడముచ్చటైన జంట

టాలీవుడ్ మెగాహీరో వరుణ్‌తేజ్ - నటి లావణ్య త్రిపాఠి వివాహం ఇటలీలోని టస్కానీలో అంగరంగ వైభవంగా జరిగింది. ఇరు కుటుంబాల బంధువులు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో వరుణ్-లావణ్య వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వైభవంగా జరిగిన ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి, అల్లు అరవింద్ కుటుంబాలకు చెందిన అగ్ర హీరోలు సందడి చేశారు. చిరంజీవి, పవన్ కల్యాణ్, అల్లు అర్జున్, రామ్ చరణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరి పెళ్లికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# బీజేపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదల

35 మందితో జాబితా విడుదల చేసిన బీజేపీ

మంచిర్యాల - వీరబెల్లి రఘునాథ్

ప్రత్యేక ప్రతినిధి అమ్మన్యూస్ 2లో

02 | అమ్మ NEWS | గురువారం | హైదరాబాద్ | 2.11.2023 | www. AMMADAILY.COM





**ఆదిలాబాద్ అమ్మన్యూస్ ప్రతినిధిః** యువకుడిగా, ఉత్సాహవంతుడిగా నేటి యువతకు ఆశా కిరణంలా కన్పిస్తున్నారు ఆదిలాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎన్నారై కంది శ్రీనివాసరెడ్డి. ఆయన చేరికతో హస్తం పార్టీలో ఫుల్ జోష్ పెరిగింది. అంతవరకు సరైన నాయకత్వంలేక క్షేత్రస్థాయిలో డీలాపడ్డ కాంగ్రెస్ కంది శ్రీనివాసరెడ్డి రాకతో పూర్వ వైభవాన్ని సంతరించుకుందని పార్టీ క్యాడర్‌లోనే విస్తృతంగా చర్చ జరుగుతోంది. నియోజకవర్గం నలుమూలల నుండి నాయకులు, ముఖ్య కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆయనకు మద్దతు పలుకుతున్నారు. అధికార పార్టీని, స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్నను ఢీకొట్టే సత్తా కలిగిన సరైన లీడర్ మీరేనంటూ ఆయన వెంట నడుస్తున్నారు. మీ వెంటే ఉంటామంటూ ఆయన అడుగులో అడుగు వేస్తున్నారు. దీంతో ఎన్నడూలేని విధంగా హస్తం పార్టీలో నూతనొత్తేజం కన్పిస్తోంది. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలతో వ్యక్తిగతంగా ప్రజల్లో మంచి పేరు, ప్రతిష్టతలు సంపాదించుకున్న కంది శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ క్యాడర్ వెన్నుదన్నుగా నిలవడంతో కాంగ్రెస్ గెలుపును ఇక ఎవరూ ఆపలేరనే సంకేతాలు బలంగా వెల్లిపోయాయి.

## హస్తంపార్టీలో ఊపందుకుంటున్న చేరికలు

ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోట ఆదిలాబాద్ నియోజకవర్గం. 2009 ఎన్నికల అనంతరం నుండి బీఆర్ఎస్ పుంజుకోవడంతో హస్తం పార్టీ క్షేత్రస్థాయిలో బలహీన పడింది. అప్పటి వరకు పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న స్వర్గీయ చిల్కూరి రాంచంద్రారెడ్డికి వయస్సు మీద పడడంతో ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లో క్రీయాశీలక పాత్ర పోశించలేకపోయారు. దీంతో ఆ తర్వాత వచ్చిన నేతలు పార్టీని నడిపించినప్పటికీ క్యాడర్‌లో మాత్రం జోష్ నింపలేకపోయారు. వరుసగా జరిగిన ఎన్నికల్లోనూ అపజయాలు చవిచూడడంతో పార్టీ క్యాడర్ మరింత క్షీణించింది. ఎప్పుడైతే ఎన్నారై కంది శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో

# కాంగ్రెస్ వైపు.. ఓటర్ల చూపు..!

- కంది శ్రీనివాసరెడ్డి రాకతో కాంగ్రెస్‌లో ఫుల్ జోష్
- స్వచ్ఛందంగా తరలివస్తున్న నాయకులు, కార్యకర్తలు
- భారీ చేరికలతో కళకళలాడుతున్న ప్రజాసేవా భవన్
- ఇన్నాళ్లు సరైన నాయకత్వం లేక డీలాపడ్డ హస్తం పార్టీ
- ధీటైన క్యాండెంట్ చేరికతో శ్రేణుల్లో నూతనోత్సాహం
- అధికార పార్టీని ఢీకొట్టే సత్తా కలిగిన వ్యక్తిగా ముద్ర
- సేవా కార్యక్రమాలతో వ్యక్తిగతంగా కేఎస్ఆర్‌కు మంచి ఇమేజ్

అడుగుపెట్టారో పార్టీ శ్రేణుల్లో కొంత నమ్మకం ఏర్పడింది. ఆయనపై ఆశలు చిగురించాయి. అంగబలం, ఆర్థికబలం కలిగిన నేతగా, ప్రజల మేలు కోరే వ్యక్తిగా ఒక విశ్వాసాన్ని, భరోసాను కల్పించడంతో ఆయన సమక్షంలో భారీ సంఖ్యలో చేరికలు ఊపందుకున్నాయి. పెద్దఎత్తున పట్టణంలోని పలు వార్డుల నుండే కాకుండా నియోజకవర్గం నలుమూలల నుండి తరలివస్తూ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. వారందరినీ సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పుతున్నారు. మళ్లీ మంచిరోజులు వచ్చాయని, కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమనే దీమాను కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు.

## అధికార పార్టీని ప్రశ్నించే దమ్మున్న నేత

అటు అధికార పార్టీ ఎమ్మెల్యే జోగు రామన్నపై కంది శ్రీనివాసరెడ్డి చేస్తున్న విమర్శలు, ఇప్పటివరకు చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రశ్నిస్తున్న తీరుకు పలువురు ఆకర్షితులవుతున్నారు. ప్రశ్నించేవాడు లేకనే అవినీతి రాజ్యమేలుతోందని, ఆదిలాబాద్ నియోజకవర్గం రూపురేఖలు మారాలంటే మార్పు తప్పనిసరని, అనివార్యమని ఓటర్లు సైతం భావిస్తున్నారు. అందుకే ఈసారి కాంగ్రెస్ వైపే వారంతా మొగ్గుచూపుతున్నట్టుగా తెలుస్తోంది. వారికి ఎన్నారై కంది శ్రీనివాసరెడ్డి వంటి ప్రజానేత, పేదల ఆప్తుడు, డైనమిక్ లీడర్ ప్రత్యామ్నాయ శక్తిగా కన్పిస్తున్నాడు. మరోవైపు ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యతను తమ భుజాలపై వేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు చాటి చెబుతున్నారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ తప్ప మరొకటి కాదని, ఓటర్లు సైతం ఈసారి హస్తం పార్టీ వైపే మొగ్గు చూపుతున్నట్టుగా క్షేత్రస్థాయిలోనూ విస్తృత ప్రచారం జరగడం విశేషం. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్న కంది శ్రీనివాసరెడ్డి తనదైన శైలిలో ప్రజాక్షేత్రంలోకి దూసుకెళ్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకం అవుతున్నారు. పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ హామీలపై విస్తృతంగా ప్రచారం చేపట్టి ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నారు. అందుకే పార్టీ అధిష్టానం ఆయననే సరైన అభ్యర్థిగా భావించి పార్టీ టికెట్‌ను కేటాయించింది. దీంతో ఎన్నికల ప్రచారం కనదనరంగంలోకి దూకేందుకు శ్రీనివాసరెడ్డి వ్యూహాలు రచిస్తున్నారు.







## గులాబీలో 'బంధు' గుబులు!

సీఎం కేసీఆర్ రెండు వారాల నుంచి రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. అక్కడి సభలు, సమావేశాల్లో ఆయన ప్రసంగిస్తున్నారు. ఆ క్రమంలో ఆ మీటింగులకు ప్రజలు భారీగానే వస్తున్నట్టు అనిపిస్తున్నప్పటికీ, జన సమీకరణ సమయంలో అనేక తలనొప్పులు ఎదురవుతున్నాయని వారు చెబుతున్నారు. ముఖ్యంగా దళిత బంధు పథకం అమలైన గ్రామాల్లో లబ్ధిదారులు పది మందో, పదిహేను మందో ఉంటే లబ్ధిపొందని వారు వందల్లో ఉన్నారు. కొద్ది నెలల క్రితం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన బీసీ, మైనారిటీ బంధు పథకాల పరిస్థితీ అదే. వాటికోసం దరఖాస్తు చేసుకున్న వారందరూ ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయారు. ఇప్పుడు జన సమీకరణ కోసం నియోజకవర్గ నేతలు గ్రామాల్లోకి వెళ్లినప్పుడుం ఈ బాధితులందరూ వారిని నిలదీస్తున్నారు. 'మీ వాళ్లకు, మీకు అనుకూలంగా ఉన్న వాళ్లకు మాత్రమే స్కీములను ఇచ్చారు. మాకేమైనా ఇచ్చారా..? పోనీ ఎప్పటిలోగా ఇస్తారో చెప్పండి' అంటూ ప్రశ్నిస్తుండటంతో నాయకులకు నోట మాట రావటం లేదు. ఇదే విషయాన్ని పలువురు లీడర్లు బీఆర్ఎస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్టు వినికిడి. 'పోయినసారి నిరుద్యోగ భృతి లాగా ఈసారి దళిత, బీసీ, మైనారిటీ బంధు పథకాలను ఎన్నికల ప్రణాళికలో చేరిస్తే బాగుండేది. ప్రజలకు కొత్త పథకాలపై కొంచెం ఆశలుండేవి.. మనకు రాజకీయ ప్రయోజనం కలిగేది. కానీ వాటిని ముందే ప్రకటించాం. ఆయా స్కీముల అమల్లో జరిగిన లోపాలు, లొసుగులు, వైఫల్యాలతో ఎలక్షన్లలో మన పరిస్థితి రివర్స్ అవుతోంది' అని పలు జిల్లాలకు చెందిన నేతలు సీఎం కేసీఆర్ వద్ద వాపోయినట్టు సమాచారం. మొత్తానికి 'బంధు'ల పథకాలు ప్రచారంలో అధికార పార్టీకి లబ్ధిచేకూర్చడం మాటేమోగానీ ప్రశ్నలై నిలదీస్తున్నాయి.

## భగ్గుమన్న మాజీ ఎంపీ

- భవిష్యత్ నిర్ణయం ప్రకటిస్తానన్న విశ్వేశ్వర్ రెడ్డి
- బీజేపీ మూడవ విడత జాబితా రిలీజ్
- జనసేనతో పొత్తు ఖాయమన్న సంకేతాలు
- జనసేనకు కూకట్ పల్లి, శేరి లింగంపల్లి నియోజకవర్గాల కేటాయింపు

ఎట్టకేలకు అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థుల మూడవ జాబితాను బీజేపీ విడుదల చేసింది. అందరూ ఊహించినట్లుగానే ఈ జాబితాలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శేరి లింగంపల్లి, కూకట్ పల్లి నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను బీజేపీ చేర్చలేదు. ఈ స్థానాలను జనసేనకు కేటాయిస్తున్నట్లు గత కొంత కాలంగా జరుగుతున్న ప్రచారానికి బలం చేకూర్చేలా బీజేపీ జాబితా ఉండటంతో నగరంలోని జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కూకట్ పల్లి నుంచి జనసేన తెలంగాణ ఇంచార్జీ నేమూరి శంకర్ గౌడ్, శేరిలింగంపల్లి నుంచి జన సేన మహిళా విభాగం నాయకురాలు శిరీష పోటీ చేయనున్నారు.మరో వైపు బీజేపీ మూడవ జాబితాపై కాషాయ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గ్రేటర్ పరిధిలోని శేరి లింగంపల్లి, కూకట్ పల్లి నియోజకవర్గాలను జనసేనకు కేటాయిచండాన్ని కాషాయ సైనికులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎవరి కోసమొ ఎవరిని బలి చేస్తున్నారన్న చర్చ బీజేపీలో జోరందుకుంది. ఇదిలా ఉండగా మొదటి నుంచి బీజేపీకే కూకట్ పల్లి, శేరిలింగంపల్లి స్థానాలకు ఉండాలని పోరాడుతున్న చేవెళ్ళ మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లోక్ సభ ఎన్నికలకు దృష్టిలో పెట్టుకుని శేరిలింగంపల్లి, కూకట్ పల్లి స్థానాలను బీజేపీ ఇవ్వాలన్న తన సూచనను పార్టీ తిరస్కరించడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. జాబితా విడుదలైన వెంటనే కొంత మంది బీజేపీ సీనియర్లతో మాట్లాడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి తాను పార్టీకి పని చేయడం కష్టమని తేల్చి చెప్పారు. త్వరలోనే తన నిర్ణయాన్ని స్పష్టం చేస్తానని కూడా హెచ్చరించారు. దీంతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీలో ఉంటారా, వీడుతారా అన్న చర్చ కూడా మొదలైంది.

## మూడవ విడత బీజేపీ జాబితాలోని అభ్యర్థుల పేర్లు

- మంచిర్యాల - వీరబెల్లి రఘునాథ్
- ఆసిఫాబాద్ - అజ్మీరా ఆత్మరామ్ నాయక్
- బోధన్ - వడ్డి మోహన్ రెడ్డి
- బాన్సువాడ - ఎండల లక్ష్మీనారాయణ
- నిజామాబాద్ రూరల్ : దినేష్ కులాచారి
- మంథని - చందుపట్ల సునీల్ రెడ్డి
- మెదక్ - పంజా విజయ్ కుమార్
- నారాయణఖేడ్ - జేనవాడే సంగప్ప
- ఆంధోల్ - పల్లి బాబూమోహన్
- జహీరాబాద్ - రామచంద్ర రాజనర్సింహ
- ఉప్పల్ - ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్
- ఎల్బీ నగర్ - సామ రంగారెడడ్
- రాజేంద్ర నగర్ - తోకల శ్రీనివాసరెడ్డి
- చేవెళ్ళ - కేఎస్ రత్నం
- పరిగి - బూనేటి మారుతీ కిరణ్
- ముషీరాబాద్ - పూస రాజు
- మలక్‌పేట్ - సామరెడ్డి సురేందర్ రెడ్డి
- అంబర్‌పేట్ - కృష్ణా యాదవ్
- జూబిలీహిల్స్ - లంకల దీపక్ రెడ్డి
- సనత్ నగర్ - మర్రి శశిధర్ రెడడి
- సికింద్రాబాద్ - మేకల సారంగపాణి
- నారాయణపేట - కే.రతాంగ్ పాండు రెడ్డి
- జడ్చర్ల - చిత్తరంజన్ దాస్
- మక్తల్ - జలంధర్ రెడ్డి
- వనపర్తి - అశ్వత్థామ రెడ్డి
- అచ్చంపేట - దేవని సతీష్ మాదిగ
- షాద్‌నగర్ - అందే బాబయ్య
- దేవరకొండ - కేతావత్ లాలూ నాయక్
- హుజూర్ నగర్ - చల్లా శ్రీలతా రెడ్డి
- నల్లగొండ - మాదగాని శ్రీనివాస గౌడ్
- ఆలేరు - పడాల శ్రీనివాస్
- పరకాల - డాక్టర్ పి. కాళీ ప్రసాద్
- పినపాక - పొడియం బాలరాజు
- పాలేరు - నున్నా రవికుమార్
- సత్తుపల్లి - రామలింగేశ్వర్ రావు

